క్లుప్తంగా

భగవద్గీత గ్రంథాలపై ప్రచారం

ఉప్పునుంతల: మండలంలోని కొరటికల్‌లో రెండో రోజు సోమవారం భగవద్గీత గ్రంథాలపై ప్రచారం నిర్వహించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందజేశారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక నాగర్‌కర్నూల్ అచ్చంపేట శాఖల అధ్యక్షులు మనోహర్, సాయి శంకర్ శ్రేష్టి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శ్రీమద్ భగవద్గీతను ఆచరించి జీవితాలను ధన్యం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమాదేవి, స్వప్న, నిరంజన్, చంద్రకళ, తిరుపతి, మంజుల, నరసింహ, రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ



కల్వకుర్తి: మండలం మొకురాల గ్రామానికి చెందిన మొగులాల్‌కు మంజూరైన రూ.2.5 లక్షల సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం అందజేశారు. పేదల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ సస్పెండ్

కందనూలు: జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జిలో ఈనెల 2వ తేదీ పేకాట ఆడుతూ ఏఆర్ కానిస్టేబుల్ బాలయ్య రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. ఈ మేరకు ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎస్పీ మనోహర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇద్దరిపై కేసు నమోదు

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన మట్ట శ్రీశైలంగౌడ్ నివాసంలో సోమవారం ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 10 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించారు. పోషమ్మతండాకు చెందిన రాత్లవత్ లక్ష్మణ్‌నాయక్ నాటుసారా సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ కళాశాలలో రక్తదాన శిబిరం

బిజినేపల్లి: మండలంలోని పాలెం వ్యవసాయ కళాశాలలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 30 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఆర్. సుశీల తెలిపారు.

వ్యక్తికి రిమాండ్

కందనూలు: జిల్లా కేంద్రంలో రెండు ఆటోలు చోరీ చేసిన వ్యక్తిని రిమాండ్ చేసినట్లు ఎస్‌ఐ మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద కొత్తపల్లికి చెందిన చంద్రకంటి శేఖర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 6వ తేదీ రెండు ఆటోలు చోరీ చేశాడు. రెండు ఆటోలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

పెంట్లవెల్లి: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్‌ఐ సురేష్ కోరారు. సోమవారం మండలంలోని జటప్రోలు గ్రామ సమీపంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేపట్టారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని దేవదారికుంట, జయరాం తండాల్లో సోమవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ పర్వతాలు నాయక్, వార్డు మెంబర్లు ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ వసూరాంనాయక్, వార్డు సభ్యులు రాంలాల్, మోతీలాల్, లచ్చిరాం, చంద్రు, చందు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పీర్ల పండుగ

వంగూరు: మండలం పోల్కంపల్లిలో గోకర్ హుస్సేన్‌సాహెబ్ ఈనెల 9వ తేదీ నుంచి కొత్త పీర్ల పండుగ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మొదటిరోజు పెద్ద సరి ఎత్తు, మాలీజ ఫాతిహాల్, రాత్రి అలయ్‌బలయ్, 10న కందూరు, సాయంత్రం పీర్ల ఊరేగింపు, నిమజ్జనం ఉంటుందని తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

తెలకపల్లి: మండల కేంద్రంలోని మండల కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కల్వకుర్తిరూరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు ఆనంద్‌గౌడ్ ప్రిన్సిపాల్ సరితను కోరారు. సోమవారం పట్టణంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

గద్దర్‌కు ఘన నివాళి



మన్ననూర్‌లో నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు సోమవారం సీపీఐ, రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ ఆనంద్‌జీ, మర్యాద వెంకటయ్య, మారేడు శివశంకర్, కపిలవాయి గోపి, రామస్వామి, కొత్ర శేఖర్, రజక సంఘం జిల్లా నాయకులు కొత్ర నవీన్, శేఖర్‌లు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద కళాకారులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. సహదేవ్, సత్యం, ప్రణీత్, మల్లేష్, వెంకటేష్, గణేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని వివిధ పార్టీల నాయకులు గద్దర్‌కు నివాళులర్పించారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, గ్రామ పంచాయతీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, లింగస్వామి, రామస్వామి, లక్ష్మయ్య, మైసమ్మ, అలివేల, యాదమ్మ పాల్గొన్నారు.

అమ్రాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట పదర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. గద్దర్ అంతిమ యాత్రలో పాల్గొనేందుకు అమ్రాబాద్, పదర మండలాల నుంచి ప్రజలు, తరలివెళ్లారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్‌లో బీఆర్‌ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. యూత్ మండల అధ్యక్షుడు యాదగిరి, కృష్ణ, నర్సింహా, ప్రసాద్, ప్రభాకర్, కృపానందం, గజినిశ్రీను, నాగయ్య, సామేల్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాస్ నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నాగరాజు, అజయ్ కుమార్, జయంతి, ఝాన్సీ, నవ్యశ్రీ, అలివేలు, పావని, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ హనుమంతు, మాలల చైతన్యసమితి నియోజకవర్గ అధ్యక్షుడు అవుట ఎర్ర శ్రీనివాసులు, మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, నాగేటి మోహన్, మూలె శివకుమార్, తదితరులు నివాళులర్పించారు.

కొల్లాపూర్: పట్టణంలో గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సురగాని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివమాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరమోని యాదగిరి మాదిగ, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కలమంద శేఖర్, రాష్ట్ర నాయకులు బండి శ్రీను నివాళులర్పించారు.

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో గద్దర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్సూర్, గోవింద్, బంగారయ్య, బస్వరాజ్, సుల్తాన్, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్: ప్రజాగాయకుడు గద్దర్ ఆశయాలను కొన సాగిద్దామని ప్రభుత్వవిప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని మన్ననూర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

చారకొండ: మండలంలోని తుర్కలపల్లి గద్దర్ చిత్రపటానికి గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు. గద్దర్ సేవలను కొనియాడారు.

ఐక్యతతోనే హక్కుల సాధన



సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

వెల్దండ: ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో బ్రహ్మగిరి దేవాలయంలో ముదిరాజ్ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అందరూ ఐకమత్యంతో రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏ మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ కసారపు వెంకటయ్యముదిరాజ్, జిల్లా కార్యదర్శి ఐయ్య మల్లయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, ఆ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్, కృష్ణ, బాల్‌రాజు, ఎర్రశ్రీను, వెంకటేష్, శ్రీశైలం, బొక్కలశ్రీనువాస్ ఉన్నారు.

గడప గడపకూ కాంగ్రెస్

కల్వకుర్తి రూరల్: మండలంలోని జీడిపల్లిలో సోమవారం గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా శివ, హర్షత్ కుటుంబాలకు రూ.25వేలు, రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, నిజాముద్దీన్, బాలరాజు, జంగయ్య గౌడ్, కృష్ణారెడ్డి, ఎల్లయ్య, రమేష్‌గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

స్పీకర్ బాక్స్ వితరణ



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలకు పోర్టబుల్ స్పీకర్ బాక్స్‌ను అందజేశారు. హెచ్‌ఎం హన్మంత్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శేఖర్, రవి, బురాన్, బచ్చన్న, జంగయ్య ఉన్నారు.

క్రీడాప్రాంగణాల పరిశీలన



చారకొండ: మండలంలోని తుర్కలపల్లి, చారకొండ, మర్రిపల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీడీఓ జయసుధ క్రీడాప్రాంగణాలను పరిశీలించారు. సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడా ప్రాంగణాల బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో మొక్కల నాటే కార్యక్రమంపై ఆరా తీశారు. ఆయన వెంట ఏపీఓ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల రాస్తారోకో



నాగర్‌కర్నూల్ అంబేద్కర్ చౌరస్తాలో



పెద్దకొత్తపల్లి బస్టాండ్‌లో..

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులు నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మద్దతు తెలిపారు. రామకృష్ణ, రాము, వెంకటయ్య, కృష్ణ, తిరుపతయ్య, బాలస్వామి, కాశీం, శాంతయ్య, రాము, నాగయ్య, వెంకట్‌రెడ్డి, అలివేలమ్మ, దేవేంద్రమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 33వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బాలస్వామి, మహెబూబ్, చిట్టెమ్మ, లక్ష్మి, తదితరులున్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో పంచాయతీ కార్మికులు మానవహారం చేపట్టి అనంతరం అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు హాజరయ్యారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: పట్టణంలోని బస్టాండ్‌లో గంట పాటు పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఎస్‌ఐ రాజు యాదవ్ దీక్షా శిబిరం వరకు తరలించి ధర్నాను విరమింపచేశారు.

తాడూరు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, బాలయ్య, సుబ్బయ్య, ఆనంద్, చంద్రయ్య, పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తుమ్మ మహేష్, మండల అధ్యక్షుడు ఎండీ సైదుల్, వీరస్వామి, పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి వంటావార్పు చేశారు. మురళీధర్, నాయకులు విమల్, లక్ష్మీనారాయణ, యాదయ్య, మహిపాల్, బుజ్జయ్య, రుక్కయ్య, రామచంద్రయ్య, రమేష్, యాదయ్య ఉన్నారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండల కేంద్రాల్లో పంచాయతీ కార్మికుల నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బల్మూర్: మండలంలోని గోదల్‌లో నిర్వహించిన బహిరంగ సభ్యలో గ్రామానికి చెందిన పీజేఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్వర్‌రెడ్డితో పాటు 120 మంది కాంగ్రెస్, బీజేపీ నుంచి సోమవారం ప్రభుత్వ విప్ బాలరాజు సమక్షంలో చేరారు.

అచ్చంపేటలో శాంతిర్యాలీ...

మణిపూర్ ఘటనను నిరసిస్తూ అచ్చంపేటలో క్రైస్తవులు, ముస్లిం, మైనార్టీలు నాయకులు శాంతీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్యయాదవ్, నారాయణ, గోపాల్‌నాయక్, చుక్కారెడ్డి, రుక్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కరుణాకర్, శివశంకర్, అంకులయ్య, భూషన్న, ఎర్రయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరి



అచ్చంపేట రూరల్: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉప మలేరియాధికారి అశోక్‌ప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని బీసీ వసతిగృహం ఆవరణలో విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. 150 మంది విద్యార్థులను పరీక్షించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. కళ్ల కలకపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీరాంనాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే

కల్వకుర్తి: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో సోమవారం వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి క్లబ్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బాండ్‌లను ధరించారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి శ్రీలక్ష్మి, స్వామి, రేణుక, మౌనిక, కల్పన తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో బాధిత కుటుంబానికి సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌లు శివకుమార్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి సహకారంతో జంగమ్మ, రాములమ్మ, రూ.5వేలు, రూ.3వేల చొప్పున అందజేశారు. నాయకులు జయంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంజయ్య, ఇదమయ్య, ఎల్లయ్య, పర్వత్‌రెడ్డి, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఎర్రయ్య, తదితరులు ఉన్నారు.

మట్టి తరలింపు అడ్డగింత

వంగూరు: మండలంలోని తిప్పారెడ్డిపల్లి సమీపంలో డీఎల్‌ఐ కాలువల తవ్వకాల ద్వారా వచ్చిన మట్టిని కొందరు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. గమనించిన గ్రామస్తులు, రైతులు సోమవారం టిప్పర్లను అడ్డుకున్నారు. గ్రామంలో నిత్యం టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్లు గుంతలమయంగా మారాయని వివరించారు. అడ్డుకున్న వారిలో లింగయ్య, అశోక్, లక్ష్మయ్య, చంద్రయ్య ఉన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం



కల్వకుర్తిలో అవగాహన కల్పిస్తున్న సూపరింటెండెంట్ శివరాం



తాడూరులో..

కల్వకుర్తి టౌన్: తల్లి పాలు అమృతంతో సమానమని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శివరాం అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆస్పత్రిలో తల్లులకు, గర్భిణులకు తల్లి పాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు స్వర్ణలత, యశోద, విజయ్‌కుమార్, సింధు, విష్ణుప్రియ, ప్రభావతి, నర్సులు, బాలింతల, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతల: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బీపాషా, అమృతమ్మ అన్నారు. సోమవారం మండలంలోని కాంసానిపల్లి 2వ అంగన్‌వాడీ కేంద్రంలో, తిప్పాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయకుమార్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ తదితరులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సైపర్‌వైజర్ వనజ, అంగన్‌వాడీ వర్కర్లు సుచిత్ర, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సీఈఓ ఉష అధికారులకు సూచించారు. అనంతరం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గుట్టలపల్లి, పాలుమూరు గ్రామాలను సందర్శించారు. ప్రతి ఇంటికి ఆరు పండ్లు, పూలమొక్కలను ఉచితంగా అందజేయాలని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అదేవిధంగా క్రీడాప్రాంగణాలు పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీడీఓ గంగమోహన్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్‌లు ఉన్నారు.



పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న సీఈఓ ఉష

పాఠశాల స్వీపర్ల వినూత్న నిరసన



నాగర్‌కర్నూల్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాల స్వీపర్లు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 42వ రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలో తలకిందులుగా నిల్చొని స్వీపర్ల వినూత్నంగా నిరసన తెలిపారు. నాయకుల మహ్మద్ అలీ, రామస్వామి, పుల్లయ్య, వెంకటయ్య గౌడ్, నిరంజన్, అలివేలమ్మ, రామలక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



లింగాల: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని డీపీఓ, మండల ప్రత్యేకాధికారి కృష్ణ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఆయన హాజరయ్యారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు ప్రజావాణికి పూర్తిస్థాయిలో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి, డీటీ ముబినాబేగం, ఏఓ నాగార్జునరెడ్డి, ఎంపీఓ కర్ణనాయక్, అంగన్‌వాడీ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట సెకండ్ ఏఎన్‌ఎంల ధర్నా



కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం రెండో ఏఎన్‌ఎంలు ఏఐటీయూసీ ధర్నా చేపట్టారు. రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ 16 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న రెండో ఏఎన్‌ఎంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. కనీస వేతనం మంజూరు చేయాలన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పర్వీన్, శ్రీవిద్య, యాదాబాయి, పద్మ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ ఎంపికలపై హర్షం



లోకేష్‌రెడ్డి



రేవతి

వంగూరు: మండలంలోని ఉప్పల్‌పహాడ్ గ్రామానికి చెందిన నరేష్ ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. 2018 నుంచి కానిస్టేబుల్‌గా విధ్యులు నిర్వర్తిస్తున్నాడు.

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన కానుగుల శేఖర్ ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ ఆదివారం వెలువడిన ఎస్‌ఐ ఫలితాల్లో ప్రతిభకనబరిచాడు.

తాడూరు: మండలంలోని యత్మతాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి సతీష్‌రెడ్డి ఎస్‌ఐ ఫలితాల్లో జోగులాంబ జోన్ పరిధిలో 3వ ర్యాంకు సాధించాడు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుమాన్ దిన్నె గ్రామానికి చెందిన మేకల లింగస్వామి పోలీస్ కానిస్టేబుల్ నుంచి ఆర్‌ఎస్‌ఐగా ఎంపికయ్యారు.

పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన తగిలి రేవతి సివిల్ ఎస్‌ఐ ఫలితాలలో 6వ ర్యాంకు సాధించి ఎస్‌ఐ ఉద్యోగాన్ని సాధించింది. పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన తగిలి బాలస్వామి, తగిలి లక్ష్మి కూతురు రేవతి మండల కేంద్రంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఆల్ సేయింట్స్ మాడల్ స్కూల్‌లో చదివింది. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు వట్టెం నవోదయలో, డిగ్రీ, పీజీ సెంట్రల్ యూనివర్సిటీలో చదివింది. బాలస్వామి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రేవతిని ఎంపీటీసీ రేణుకా నాగరాజు, మాజీ సర్పంచ్ జక్కుల నర్సింహా అభినందించారు.

కొల్లాపూర్: పట్టణంలోని చుక్కాయిపల్లి కాలనీకి చెందిన బిగులు కృష్ణచైతన్య ఆర్‌ఎస్‌ఐ పోస్టుకు ఎంపికైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని అంకిరావుపల్లికి చెందిన ఏనూటి లోకేశ్వర్‌రెడ్డి సోమవారం వెలువడిన ఎస్‌ఐ పరీక్ష ఫలితాల్లో డిప్యూటీ జైలర్ పోస్టుకు ఎంపికయ్యారు. అంకిరావుపల్లికి చెందిన ధర్మారెడ్డి, లక్ష్మి దంపతుల కూమరుడైన లోకేశ్వర్‌రెడ్డి 2022 సంవత్సరంలో విద్యుత్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించి, ప్రస్తుతం వనపర్తిలో విధులు నిర్వహిస్తున్నాడు.

కోడేరు: కోడేరు మండలం మాచుపల్లికి చెందిన కుమార్, కోడేరు గ్రామానికి పాడేండ్ల పార్వతి ఎస్‌ఐ సివిల్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగానికి ఎంపికయ్యారు.

గౌడ జాతి హక్కుల కోసం పోరాడుదాం



గౌడ సంఘం సభ్యులను సన్మానిస్తున్న ఆచారి

కల్వకుర్తిరూరల్: గౌడ హక్కుల సాధన కోసం నూతన కమిటీ సభ్యులు నిరంతరం పోరాటం చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో గౌడ సంక్షేమ సంఘం నూతన సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్, రవి గౌడ్, జంగయ్య గౌడ్, రుక్కుగౌడ్, ఆనంద్‌గౌడ్, నరేష్‌గౌడ్, నాయకులు నర్సింహా, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.